ఆర్థిక సాయం

మంచిర్యాల అర్బన్, జనవరి 31 : ఐఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయానికి బుధవారం గోనె మోహన్ రెడ్డి, మణిమాల దంపతులు కుమారుడు సంకీర్త రెడ్డి, మౌనిక ఆశ్రమంలోని వృద్ధులకు, పిల్లలకు మధ్యాహ్న భోజన సదుపాయంతో పాటు రూ.5 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ పాట్రాన్ మెంబర్ వీ మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, చందూరి మహేందర్, రెడ్డి పరివార్ సభ్యులు మన్మథ రెడ్డి, స్వరూపారాణి, భాగ్యలక్ష్మి, కళావతి, నిర్వాహకులు సదానందం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి విరాళం

మంచిర్యాల ఏసీసీ, జనవరి 31:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయం వృద్ధుల, పిల్లల ఆశ్రమాలకు బుధవారం మంచిర్యాల పట్టణ రెడ్డి కాలనీకి చెందిన గోనె మోహన్ రెడ్డి మణిమాల దంపతుల కుమారుడు సంకీర్త రెడ్డి మౌనిక (న్యూజిలాండ్ లో నివసిస్తున్న) వారి సహకారంతో ఆశ్రమంలోని వృద్ధులు, పిల్లలకు మధ్యాహ్న భోజనం, రూ.5వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ పాట్రాన్ మెంబర్ వీ.మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, చందూరి మహేందర్, రెడ్డి పరివార్ సభ్యులు మన్మథరెడ్డి, స్వరూపారాణి, భాగ్యలక్ష్మి, కళావతి, ఆశ్రమ నిర్వాహకులు సదానందం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

'రిపబ్లిక్ డే'లో పాల్గొన్న విద్యార్థికి సన్మానం

బెల్లంపల్లి, జనవరి 31:మండలంలోని రొట్టెపల్లి గ్రామపంచాయతీ కొత్తగూడెం గ్రామానికి చెందిన చిత్రం రాజును గ్రామస్తులు సన్మానించారు. మల్కేపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాజు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఢిల్లీ జరిగిన కార్యక్రమంలో పాల్గొనడంతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్రంభీం యువజన సంఘం అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, నాయకులు కోవ గణపతి, చిత్రం రాందాస్, లింగారావు, మల్లుబాయి, జలపతి, సిడాం తిరుపతి, కోవా నవీన్, సిడాం అర్జున్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డితో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

టేకుమట్లలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

జైపూర్, జనవరి 31: ఇందారం ఓపెన్ కాస్ట్ గనిలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డికి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సూచించారు. జైపూర్ మండలంలోని టేకుమట్ల, గంగిపెల్లి, వేలాల గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పర్యటించారు. టేకుమట్ల గ్రామంలో సింగరేణి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గంగిపెల్లిలో పల్లె దవాఖాన, వేలాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇందారంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. 70 మిలియన్ టన్నులు ఉన్న బొగ్గు వార్షిక ఉత్పత్తిని లక్ష మిలియన్ టన్నులకు పెంచాలన్నారు. ఉత్పత్తి పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఇందారం, టేకుమాట్ల గ్రామాల యువత కోసం ఇక్కడ ఉన్న సింగరేణి స్థలంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి ఇవ్వాలని జీఎంకు సూచించారు. క్రీడా ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ నిర్మించి ఇవ్వాలని తెలిపారు. నియోజకవర్గంలోని మందమర్రి, జైపూర్‌లో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే సాధ్య సాధ్యలను పరిశీలించాలని తెలిపారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోనె సుమలత, లింగారెడ్డి, శ్యామల, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఇందారం ఓసీ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఫయాజ్, పార్టీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని వినతి

శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు విస్తరణలో రామారావుపేటలోని దుబ్బపల్లి పూర్తిగా ముంపునకు గురైందనీ, నిర్వాసితులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని మంగళవారం టేకుమట్లకు వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి నిర్వాసితులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో దుబ్బపల్లి భూనిర్వాసితుల వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కామెర రాజమలు, ఉపాధ్యక్షుడు రాజం, కోశాధికారి బండారి సంతోష్, బాధితులు ఉన్నారు.

ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బస్సులను నడపాలి

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరేశ్ కుమార్

ఉత్తమ డ్రైవర్లను సన్మానిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

మంచిర్యాల ఏసీసీ, జనవరి 34: ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఆర్టీసీ బస్సులు నడపాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరేశ్‌కుమార్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ బస్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్, ప్రయాణికుల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 28 ఏండ్లుగా ఒక్క ప్రమాదం జరగకుండా బస్సులు నడుపుతున్న ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్టీసీ డీ ఎం రవీంద్రనాథ్, ఆర్టీసీ డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

పంటల పరిశీలన

పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి కల్పన

బెల్లంపల్లి, జనవరి 31: కాసిపేట మండలం సోనాపూర్ గ్రామ శివారులో ఎంపిక చేసిన సర్వే నంబర్లలో రైతులు వేసిన పంటలను బుధవారం వ్యవసాయ జిల్లా అధికారి జీ.కల్పన పరిశీలించారు. శనగ, జొన్న, మిరప, పంటలను పరిశీలించారు. పంటల సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఆమె వెంట ఏఈవో అంజలి, హెడ్రం సింగ్, రైతులు పాల్గొన్నారు.

నేడు జిల్లా రగ్బీ సబ్ జూనియర్ పోటీలు

శ్రీరాంపూర్, జనవరి 31 : జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీ విశ్వశాంతి హైస్కూల్లో గురువారం సబ్ జూనియర్ రగ్బీ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేశ్ తెలిపారు. 2010 నుంచి 2012 వరకు జన్మించిన బాల, బాలికలు ఈ పోటీలకు అర్హులని తెలిపారు. ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకొని రావాలని కోరారు. వివరాలకు ఆర్గనైజింగ్ కార్యదర్శి భీమిని రాజేశ్ సెల్. 9676086119లో సంప్రదించాలని కోరారు.

వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలి

- సెర్ప్ స్టేట్ ఎస్సీఆర్పీ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్

మాట్లాడుతున్న సెర్ప్ స్టేట్ అధికారి శ్రీనివాస్

నెన్నెల,జనవరి31: మహిళా సంఘాల సభ్యులు మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేసుకొని వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేలా ఎదగాలని సెర్ప్ స్టేట్ ఎస్సీఆర్పీ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ సూచించారు. బుధవారం నెన్నెల మండలంలోని పలు గ్రామాల్లో ఆయన మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘాల పనితీరును పరిశీలించారు. నెన్నెల మండల సమాఖ్య చేపడుతున్న కస్టమ్ హైరింగ్ యంత్రాలను పరిశీలించారు. నెన్నెల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐకేపీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి ప్రాసెసింగ్ చేసి ఆహార ఉత్పత్తులుగా మార్చి వినియోగదారులు, కార్పొరేట్ కంపెనీలకు విక్రయించి వ్యాపారం చేయవచ్చని తెలిపారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, యంత్రాలు అద్దెకు అందించాలన్నారు. ఆయన వెంట డీపీఎం సంజీవ్, ఏపీఎం విజయలక్ష్మి, భీమిని ఏపీఎం ప్రకాశ్‌గౌడ్, సీసీలు, వీవోఏలు , సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై డీఎల్పీవో విచారణ

విచారణ చేపడుతున్న డీఎల్పీవో ఫణిందర్‌రావు

తాండూర్, జనవరి 31 : తాండూర్ గ్రామపంచాయతీ నుంచి పలు నిధులు దుర్వినియోగం, అవకతవకలు జరిగాయని వార్డు సభ్యులు చేసిన ఆరోపణలపై బుధవారం డీఎల్పీవో ఫణీంధర్‌రావు ఆధ్వర్యంలో ఎంపీవో సత్యనారాయణతో కలిసి తాండూరు గ్రామపంచాయతీలో కార్యాలయంలో విచారణ చేపట్టారు. నిధుల దుర్వినియోగం వివరాలను డీఎల్పీవోకు వార్డు సభ్యులు తెలిపారు. పీఆర్ డీఈ ఆఫీస్ మరమ్మతులు, మత్స్యకార సంఘం భవన పరిసరాల చదును, 2020 నుంచి దాదాపు నాలుగేళ్లు రూ.20 లక్షలు శానిటేషన్ కోసం లేబర్ కోసం ఖర్చు చేసిన వివరాలు సేకరించారు. మరిన్ని వివరాలు సేకరించి నివేదికను వారం రోజుల్లో అందించాలని ఎంపీవోకు డీఎల్పీవో ఆదేశించారు. పూర్తి విచారణ అనంతరం అందిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ పూదరి నవీన్‌కుమార్, వార్డు సభ్యులు, పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

తాండూర్, జనవరి 31 : తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బోయపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం, మధుమేహ వ్యాధి నిర్ధారణ, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 32 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉండగా వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఆదివారం బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి దవాఖానలో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, కంటి డాక్టర్ అంజయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రౌతు వెంకటేశం, కార్యదర్శి ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, కోశాధికారి మద్దికుంట రామ్‌చందర్, జిల్లా మార్కెటింగ్ కో ఆర్డినేటర్ కట్కూరి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు సిహెచ్ సంగీతరావు, ఎస్ మహేందర్ రావు, లయన్ దేవరకొండ రాజయ్య, సాంబమూర్తి, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

లక్సెట్టిపేట, జనవరి 31: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని గురునానక్ గార్డెన్స్‌లో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రతిభ పరీక్షను నిర్వహించారు. లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, జన్నారం మండలాల నుంచి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 130 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. విజేతలకు నగదు బహుమతి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ స్వామి, సమితి రాష్ట్ర కన్వీనర్ పాపిరెడ్డి, జిల్లా బాధ్యుడు గంప రవీందర్, లక్సెట్టిపేట జోనల్ కన్వీనర్ సీహెచ్. రమేశ్, సభ్యులు నగధర్, ఉత్తూరి శ్రీనివాస్, కాసం రవీందర్, నలుమాసు సుధాకర్, రాచకొండ శ్రీనివాస్, రాంసింగ్, సుమతి, కొత్త వెంకటేశ్వర్లు, రంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బెల్లంపల్లి, జనవరి31: క్రీడలు ఒత్తిడి తగ్గించి మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల అంజయ్య తెలిపారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈ నెల 29 నుంచి 31 వరకు అండర్-17 బాల బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. బుధవారం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. బాలుర విభాగంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (ప్రథమ), బజార్ ఏరియా పాఠశాల (ద్వితీయ), ఇంక్లైన్ పాఠశాల (తృతీయ), బాలికల విభాగంలో ప్రభుత్వ పాఠశాల (ప్రథమ), జిల్లా పరిషత్ బాలికల పాఠశాల (ద్వితీయ), బజార్ ఏరియా పాఠశాల (తృతీయ), బహుమతులు సాధించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, పీడీలు బొంకూరి బాబురావు, కృష్ణవేణి, పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

బావిలో మృతదేహం

బెల్లంపల్లిరూరల్, జనవరి 31: బెల్లంపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని పాడుబడ్డ బావిలో బుధవారం గుర్తు తెలియని మృతదేహాన్ని బెల్లంపల్లి టూటౌన్ పోలీసులు కనుగొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హోంగార్డుపై కేసు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 31: మంచిర్యాలలోని మెడిలైఫ్ హాస్పిటల్ వద్ద బుధవారం జరిగిన గొడవలో ఆసిఫాబాద్ కు చెందిన హోంగార్డు సందీప్ గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జగదీశ్ తెలిపారు. జనవరి 30న పట్టణంలోని హెల్త్‌కేర్ హాస్పిటల్ సమీపంలో అంబులెన్స్ డ్రైవర్ కృష్ణస్వామి, దీక్షిత్ గౌడ్ మధ్య గొడవ జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న దీక్షిత్ గౌడ్ మరుసటిరోజు (బుధవారం) మెడిలైఫ్ హాస్పిటల్ వద్ద ఉన్న అంబులెన్స్ డ్రైవర్ కృష్ణ స్వామిపై సందీప్ గౌడ్, దీక్షిత్ గౌడ్ మరికొందరు కలిసి దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది అక్కడికి ఇరువర్గాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సందీప్, దీక్షిత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఈ నెల 4 నుంచి డిగ్రీ తరగతులు

బెల్లంపల్లి, జనవరి 31: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో ఫిబ్రవరి 4 నుంచి ప్రథమ సంవత్సరం సెమిస్టర్ తరగతులు నిర్వహిస్తున్నట్లు కేంద్రం గౌరవ అధికారి ప్రవీణ్‌కుమార్, కో ఆర్డినేటర్ మేకల గోపాల్ తెలిపారు. అడ్మిషన్లు పొందిన వారు ఫిబ్రవరి 4, 11, 25, మార్చి 3, 10 తేదీల్లో నిర్వహించనున్న తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

- డీఎంహెచ్‌వోకు సమ్మె నోటీసు అందజేత

మంచిర్యాల ఏసీసీ, జనవరి 31: ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు (సీఐటీయూ) ఎస్.సమ్మక్క అన్నారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో జీ సుబ్బారాయుడికి సమ్మె నోటీస్‌ను అందించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పదేండ్లయినా సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఇందుకు నిరసనగా చేపట్టిన సమ్మెలో ఆశ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకులు రాణి, లీలా, తదితరులున్నారు.

కార్మికుల నిరాహార దీక్ష

మంచిర్యాల అర్బన్, జనవరి 31 : శాలివాహన పవర్ ప్లాంట్ ముందు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో కార్మికులు బుధ వారం నిరాహార దీక్షకు కూర్చున్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించి 14 నెలలుగా కార్మికులను ఆర్థికంగా నష్టం చేస్తున్నారని, కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లిస్తామని ఒప్పుకొని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్‌మైన్స్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, బీఎంఎస్ జిల్లా కార్యదర్శి మాతూరి రాజు యాదవ్, పవర్ ప్లాంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కుంటాల శంకర్, కార్యదర్శి సత్యనారాయణ, ఆనందరావు, శ్రీనివాస్, రాజయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు రుణాలివ్వడం లేదు

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మంచిర్యాలటౌన్, జనవరి 31: మంచిర్యాల మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న 351 మంది కార్మికులకు బ్యాంకుల నుంచి వ్యక్తిగత రుణాల అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్ మారుతీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెలా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వేతనాలను చెల్లిస్తున్నారని, ఏదైనా అవసరం నిమిత్తం రుణం కోసం వెళ్తే బ్యాంకర్లు సహకరించడం లేదని వారు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. బ్యాంకర్లతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అనారోగ్యం బారిన పడిన కార్మికులు పనిచేయలేని పక్షంలో వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని, వారికి కూడా ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. జీహెచ్ఎంసీలో మాదిరిగా వేతనాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ , నాయకులు ఉప్పులేటి రామస్వామి, ఆత్మకూరి తిరుపతి, ఆవునూరి లింగయ్య, కాసిపాక గట్టయ్య, ఆవునూరి సుధాకర్, అర్జయ్య, వెలకటూరిరాజు, జాగటి శ్రీనివాస్, చొప్పదండి రాజలింగు, చిప్పకుర్తి వెంకటేశ్, ఆవుల శ్రీనివాస్, నవీన్, ఇప్ప రవి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు

- సర్పంచ్‌లు, వార్డు సభ్యులను సన్మానించిన నాయకులు, అధికారులు

కోటపల్లి, జనవరి 31 : బాధ్యతగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు సాధించవచ్చని కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ అన్నారు. కోటపల్లి ఎంపీడీవో సమావేశ మందిరంలో కోటపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు అజ్గర్ మోహియుద్దీన్, ఎంపీడీవోలు కే భాస్కర్, అల్లూరి లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్ మొహియుద్దీన్, ఏపీవో వెంకటేశ్వర్లు, రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ గుర్రం రాజన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ బైస ప్రభాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, జనవరి 31 : సర్పంచుల పదవీ కాలం ముగియడంతో మండలంలోని నీల్వాయి, సుంపుటం గ్రామాల సర్పంచులు గాలి మధు, కొండగొర్ల బాపును బుధవారం ఎంపీటీసీ రుద్రభట్ల సంతోష్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ కుబిడె వెంకటేశంలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అశోక్, సిరాజ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నీల్వాయి సర్పంచ్ గాలి మధు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. హైమాస్ట్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులకు తీర్మానించారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి 31:దండేపల్లి మండలంలోని రాజుగూడ, మేదరిపేట జీపీ పాలకవర్గాలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మర్సుకోల్ల లచ్చుపటేల్, డాంక లక్ష్మణ్, జీపీ కార్యదర్శి మౌనిక, ఉపసర్పంచులు బట్టు రాజయ్య, పుట్టపాక తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, నాయకులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

జన్నారం : పొనకల్ సర్పంచ్ జక్కు భూమేశ్‌ను సన్మానిస్తున్న ఎంపీవో రమేశ్

కోటపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

జన్నారంలో..

జన్నారం, జనవరి 31 : మండలంలోని పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు భూమేశ్, వార్డులను సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎంపీవో సింగిడి రమేశ్, కార్యదర్శి రాహుల్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, దాసరి రాజమౌళి, దుమల్ల రమేశ్, బచ్చలి కృష్ణ, మంద చిన్నయ్య, రాజనర్స, అశోక్ వార్డు సభ్యులున్నారు.

లక్సెట్టిపేటలో..

లక్సెట్టిపేట, జనవరి 31: పట్టణంలోని మండల పరిషత్ మీటింగ్ హాలులో బుధవారం ఎంపీపీ అన్నం మంగ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఎంపీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీవో ప్రసాద్, ఏపీవో వెంకటరమణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, జనవరి 31 : మండలంలో మెట్‌పల్లి పంచాయతీలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సర్పంచ్ కర్పెత లక్ష్మీభీమయ్య, ఉపసర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చెన్న కేశవులు, రమేశ్, వేణుగోపాల్‌రావు, కుమార్, గణేశ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు న్నారు.

బెల్లంపల్లి, జనవరి 31: సోమగూడెం భరత్‌కాలనీ జీపీ ఆవరణలో సర్పంచ్ ప్రమీలాగౌడ్‌తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను ఐకేపీ మహిళలు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, వార్డు సభ్యులు జాడి ప్రమీల, సల్మా, శైలజ, మహిళలు పాల్గొన్నారు.

సింగరేణి

ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

- శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జనవరి 31 : సింగరేణి సంస్థ ముందున్న సవాళ్లను ఎదుర్కోవడానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, అందుకు అధికారులు కార్మికులతో కలిసి సమష్టిగా కృషి చేయాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి సూచించారు. బుధవారం జీఎం కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశంలో జీఎం మాట్లాడారు. సంస్థ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. సంస్థపై కార్మికులకు మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ అధికారులు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలు కార్మికులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్వోటూజీఎం రఘుకుమార్, సభ్యులుగా చంద్రశేఖర్‌రెడ్డి, ఏజీఎం మురళీధర్, పీవోలు పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్, డీవైజీఎం అరవిందరావు, చిరంజీవులు, ఏజెంట్లు ఏవీ రెడ్డి, గోపాల్‌సింగ్, రాముడు, డీవైజీఎంలు డీవీ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఖర్చులపై అవగాహన కల్పిస్తాం

- మందమర్రి ఏరియా జీఎం మనోహర్

మాట్లాడుతున్న సింగరేణి ఏరియా జీఎం మనోహర్

మందమర్రి, జనవరి 31: సింగరేణి మందమర్రి ఏరియాలోని అన్ని గనులపై సమావేశాలు నిర్వహించి ఉద్యోగులకు, కార్మికులకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన, ఖర్చుల తగ్గింపు పై అవగాహన కల్పిస్తామని ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ తెలిపారు. సంస్థ స్థితిగతులు, ఏరియా పరిస్థితి పై ఉద్యోగులకు, కార్మికులకు అవగాహన కల్పించడానికే మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భూగర్భ గనుల్లో అందుబాటులోని వనరులతో బొగ్గు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉందన్నారు. యంత్రాలు, వనరుల వినియోగం, ఉత్పాదకత ఖర్చు తగ్గింపు, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధన తదితర అంశాలపై మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీలు ఫిబ్రవరి 5 నుంచి 11వ తేదీ వరకు ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై కార్మికులకు అవగాహన కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు.

మందమర్రి ఏరియాలో 95 శాతం బొగ్గు ఉత్పత్తి

సింగరేణి మందమర్రి ఏరియాలో గత జనవరి మాసంలో 95 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ తెలిపారు. ఏరియా నిర్దేశిత లక్ష్యం 4,15,500 టన్నులకు గాను 3,92,849 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిందని ఆయన తెలిపారు. ఏరియాలోని ఆర్కే ఓసీ 147 శాతం ఉత్పత్తిని సాధించగా కేకే ఓసీ 90 శాతం ఉత్పత్తిని సాధించిందని ఆయన చెప్పారు. ఆర్కే ఓసీ నిర్దేశిత లక్ష్యం 1,30,000 వేల టన్నులకు గాను 1,91,240 టన్నుల ఉత్పత్తిని సాధించిందని, కేకే ఓసీ నిర్దేశిత లక్ష్యం 1,75000 టన్నులకు గాను 1,58,226 టన్నుల ఉత్పత్తిని సాధించిందని ఆయన వివరించారు. భూగర్భ గనుల్లో కేకే 5గని నిర్దేశిత లక్ష్యం 17 వేల టన్నులకు గాను 17,527 టన్నులతో 103 శాతం ఉత్పత్తిని సాధించగా కాసిపేట గని 38 వేల టన్నులు కాగా 12,214 టన్నులు, కాసిపేట 2గని 25500 టన్నులు కాగా 8155 టన్నులు, శాంతిఖని 30 వేలకు గాను 5487 టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏజీఎం ఎం.నాగరాజు, డీవైజీఎం ఎఫ్ ఏ ఆర్ వీఎస్ ఆర్కే ప్రసాద్, డీజీఎం(సివిల్) శ్రీనివాసులు, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీవైపీఎం మైత్రేయబంధు, డీవైపీఎం ఎండీ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర అడహక్ కమిటీ మెంబర్‌గా శంకర్‌రావు

శ్రీరాంపూర్, జనవరి 31 : సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) కేంద్ర కమిటీ అడహక్ కమిటీ మెంబర్‌గా శ్రీరాంపూర్ ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావును నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశం మేరకు జె శంకర్‌రావును నియమించామని తెలిపారు.

ఓసీపీలో ఖాళీల భర్తీ పరీక్షల ఫలితాల వెల్లడి

శ్రీరాంపూర్, జనవరి 31 :శ్రీరాంపూర్ ఓసీపీలోని ఖాళీల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను బుధవారం డీవైజీఎం అరవిందరావు విడుదల చేశారు. ఓసీపీలోని ఎం క్యాటగిరీ, గ్రీజర్ హెల్పర్ల నియామకానికి పరీక్షలను నిర్వహించి ఫలితాలు వెల్లడించినట్లు పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా ఫలితాలు ప్రకటించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం చిరంజీవులు, డీవైపీఎం రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సీఎంవోఏఐకి ఎన్నికైన అధికారులకు సన్మానం

శ్రీరాంపూర్, జనవరి 31 : శ్రీరాంపూర్ ఏరియా కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు ఎన్నికైన అధికారులు అధ్యక్షుడు కే వెంకట్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డిని సంఘం రాష్ట్ర నాయకులు కే సురేందర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, పింగిలి రాంరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అన్‌రెడ్డి, సమ్మిరెడ్డి, లక్ష్మారెడ్డి, భీమ్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, గొట్టం తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, బాపురెడ్డి, రాం చంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రిటైర్డ్ అధికారికి సన్మానం


సురేంద్ర ప్రసాద్‌సింగ్‌ను సన్మానిస్తున్న జీఎం, అధికారులు

జైపూర్, జనవరి 31: ఎస్టీపీపీలో సూపరిండెంట్ ఆఫ్ మైన్స్‌గా విధులు నిర్వహించి విరమణ పొందుతున్న సురేంద్ర ప్రసాద్‌సింగ్‌ను బుధవారం జీఎం బస్విరెడ్డి, ఇతర అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, ఏజీఎం పీఎస్ కే. శ్రీనివాసులు, ఏజీఎం ఎఫ్‌జీడీ ఎంఎన్‌వీ రమణ, డీజీఎం కోల్ క్వాలిటీ రాయమల్లు, సీఎంవోఐ ఏరియా అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ శ్రీ రామశాస్త్రి, ఎస్వోటూ ఈడీ ప్రభాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.